విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 17, జనవరి 2023

కానిస్టేబుల్ పరీక్షను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - నంద్యాల : ఈ నెల 19న నిర్వహించే మోడల్ కానిస్టేబుల్ పరీక్షను

జయప్రదం చేయండని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి. నాగరాముడు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగరాముడు మాట్లాడుతూ ఈనెల 19వ తేదీన ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరిగే మోడల్ కానిస్టేబుల్ పరీక్ష జయప్రదం చేయాలని కోరుతూ నంద్యాల పట్టణంలోని వివిధ కోచింగ్ సెంటర్లలో ప్రచారం నిర్వ హించడం జరిగిందన్నారు. ఈ పరీక్ష నిర్వహించడం వల్ల ఎన్నో సంవత్సరాల నుండి కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ కోచింగ్ సెంటర్లలో మగ్గిపోతున్న కానిస్టేబుల్ అభ్యర్థులు 21న జరగబోయే కానిస్టేబుల్ పరీక్షను ఎటువంటి భయం లేకుండా, ఇబ్బందులు లేకుండా కానిస్టేబుల్ పరీక్ష రాయ డానికి ఉపయోగపడుతుందని, అందుకోసమే కానిస్టేబుల్ అభ్యర్థుల్లో భయం పోగొట్టి మానసిక స్థైర్యాన్ని నింపడం కోసమే ఈ మోడల్ కానిస్టేబుల్ పరీక్షను రాష్ట్ర నాయకత్వం నిర్వహిస్తుందన్నారు. కాబట్టి నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న కానిస్టేబుల్ అభ్యర్థులు అందరూ కూడా ఈ మోడల్ కానిస్టేబుల్ పరీక్షను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పరీక్ష ను నంద్యాల పట్టణంలోని మేఘన కోచింగ్, సుభాష్ చంద్రబోస్ కోచింగ్ సెంటర్ సెంటర్, స్టార్ కోచింగ్ సెంటర్, భారత్ కోచింగ్ సెంటర్, సిద్ధార్థ అకాడమీలలో నిర్వహించడం జరుగుతుందన్నారు.

పదోన్నతి ఉత్తర్వులతో ఉపాధ్యాయులలో గందరగోళం

విశాలాంధ్ర - నంద్యాల : అసంబద్ధ పదోన్నతి ఉత్తర్వులతో ఉపాధ్యాయు లలో గందరగోళం నెలకొందని ఎస్టీయు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి అజాం బేగ్, మౌలాలిలు

విమర్శించారు. ఎస్టీయు నంద్యాల జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఆజంబేగ్, మౌలాలి,రాష్ట్ర సహాధ్యక్షుడు చంద్రశేఖర్ లు మాట్లాడుతూ అధికారుల అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 5809 పాఠశాల సహాయకుల పోస్టులను అర్హతకల్గిన ఎస్జీటీ ఉపాధ్యాయులతో నెలకు 2500 అదనపు అలవెన్సు ఇచ్చి పనిసర్దుబాటు చేయాలని రాత్రికి రాత్రి పూర్తి చేయాలంటూ ఉత్తర్వులు విడుదలచేసిందని, కానీ సరియైన విధి విధానాలు తెలియక ఎవరు సీనియరో, ఎవరు జూనియరో, ఎక్కడ ఖాళీలు ఉన్నాయో, ఉపాధ్యాయుల అభిప్రాయాలతో సంభందం లేకుండా మండలాలు దాటిస్తే ఎలా, ఇవి నిజమైన ప్రమోషన్లా, ఈ సర్వీసును లెక్కిస్తారా, పని సర్దుబాటు అంటూ జీతం అక్కడే తీసుకోవాలలంటున్నారని, ఇలాంటి సందేహాలు ఉపాధ్యాయులలో ఆందోళన కలిగి సంక్రాంతి పండుగను సైతం కుటుంబ సభ్యులతో సంతోషంగా చేసుకోలేక పోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా బదిలీలు, ప్రమోషన్ల విషయంలో ఉపాధ్యాయ సంఘ నాయకులతో సమావేశం నిర్వహించి సరియైన మార్గదర్శకాలతో జిల్లా కేంద్రంగా ప్రమోషన్ కౌన్సెలింగ్ నిర్వహించి న్యాయం చేయాలని లేకపోతే మళ్లీ న్యాయస్థానం మెట్లు ఎక్కవలసి వస్తుందన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు వై. వెంకటరామిరెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు ప్రసాదురెడ్డి, శివశంకర్, ప్రసాద్, టెక్నీక ల్ కమిటీ కన్వీనర్ నాగేంద్రకుమార్, నాగేశ్వర్ రెడ్డి, అమీర్, అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు రూ. 50లక్షల పరిహారం చెల్లించాలి

విశాలాంధ్ర - నంద్యాల : డోన్ మండలం దొరపల్లె బ్రిడ్జి దగ్గర నేషనల్ హైవే 44 నందు శనివారం అర్ధరాత్రి సమయంలో దొరపల్లె గ్రామానికి చెందిన ఎల్లా కృష్ణ,

రామకృష్ణ, డోన్‌కు చెందిన చాకలి నందిష్‌లు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. నేషనల్ హైవే అధికారులు సర్వీస్ రోడ్డు వేయక పోవడం వల్లే ఆ ప్రమాదం జరిగిందని,దానికి బాధ్యత వహిస్తూ వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి 50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని, 6 గ్రామాలకు ప్రధాన రహదారి నుండి దారికి సర్వీస్ రోడ్డు లేకపోవడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు, డోన్ మున్సిపల్ కౌన్సిలర్ సుంకయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు ఆరోపించారు. నంద్యాల జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 6 నెలల కాలంలో 18 మంది రోడ్డు ప్రమాదంలో మరణించారని, కొందరు గాయా లకు గురయ్యారని ఆరోపించారు. చాల కుటుంబాలు అనాథలుగా మిగిలిపోయాయని, దీనిపై దొరపల్లె గ్రామ సచివాలయం దగ్గర సీపీఐ ఆందోళన నిర్వహించి సమస్య పరిష్కారం చేయాలని కోరినప్పటికీ మంత్రి స్పందన లేకపోవడం బాధాకరమని విమర్శించారు. గ్రామానికి వెళ్లిన మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి గ్రామంలో పార్టీలకతీతంగా గ్రామ ప్రజలందరూ నిరసన వ్యక్తం చేశారని, వెంటనే సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో నేషనల్ హైవే రోడ్డు ముట్టడిస్తామని హెచ్చరించారు.

పాదయాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - నందికొట్కూరు : ఈనెల 28న సంగమేశ్వరం టు చలో సిద్దేశ్వరం పాదయాత్రను జయప్రదం చేయాలని రాయలసీమ స్టీరింగ్ కమిటీ సభ్యులు కొండేపోగు చిన్నసుంకన్న పిలుపునిచ్చారు. సోమవారం నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజా చైతన్యం కోసం బైరెడ్డి స్వగృహం నుంచి పటేల్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొండేపోగు సుంకన్న, బిజెపి పట్టణ అధ్యక్షులు గూడూరు రవి కుమార్ రెడ్డి మాట్లాడుతూ సంగమేశ్వరం వద్ద కృష్ణా నదిపై 1250 కోట్లతో కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తున్న ఐకానిక్ బ్రిడ్జి స్థానంలో బ్యారేజ్ బ్రిడ్జినీ నిర్మించాల న్నారు. బ్యారేజ్ బ్రిడ్జి నిర్మించినట్లయితే రాయలసీమ రైతులకు, ప్రజలకు త్రాగు, సాగునీరు నిరంతరం ఎల్లప్పుడు నీటి కొరత లేకుండా ఉంటుందన్నారు. ఐకానిక్ బ్రిడ్జి నిర్మించినట్లయితే వాటి వల్ల ఇక్కడి ప్రజలకు ఏమి ఉపయోగం ఉండదు అన్నారు. నియోజవర్గంలో మూడు మండ లాలు డ్రై ఏరియాగా ఉన్నాయని, నియోజవర్గంలో ప్రజలందరూ సంతోషంగా ఉండా లంటే ఈనెల 28న సంగమేశ్వరం నుండి సిద్దేశ్వరం వరకు నిర్వహించబోయే పాదయాత్రను విజయవంతం చేసేందుకు నియోజవర్గంలోని అన్ని మండలాల ప్రజలు పార్టీలక తీతంగా కదిలి రావాలని కోరారు. చట్ట మురళి, లాయర్ మధు, గూడూరు శివారెడ్డి,నాగన్న,శివ, రాంబాబునాయుడు, ప్రసాద్,భాస్కర్, శ్రీకాంత్, బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - బనగానపల్లె : బనగానపల్లె మండలంలో గ్రామీణ,పట్టణ తెలుగువారి సంస్కృతిని ప్రతిబింబిచేలా సంక్రాంతి సంబరాలు కన్నుల పండు వగా జరిగాయి. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రతి ఇంటా వాకిళు రంగవల్లులతో నిండిపోయాయి. మహిళలు తెల్లవారుజాము నుండే తమ ఇంటి ముంగిట భోగి మంటలు గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల ప్రదర్శన, పతంగులు,రథం ముగ్గులను తెలియజేసే విధంగా రంగవల్లులు వేసుకున్నారు. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు సంబరాల్లో మునిగి తేలారు. పలు ప్రాంతాల్లో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహిం చారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఆదివారం మకర సంక్రాంతి రోజున తీపి పదార్థాలు చేసుకుని పండుగ జరుపుకొన్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలు సోమవారం కనుమ, మంగళవారం ముక్క నుమ పండుగలతో సరదాగా గడిపారు ఇది ఇలావుండగా మండలంలోని ప్రముఖ దైవ క్షేత్రమైన యాగంటి ఉమామహేశ్వర దేవస్థానంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించు కునేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడంతో క్షేత్రం కిటకటలాడింది. స్వామివారి పార్వేట ఉత్సవం కారణంగా ఉదయం దేవస్థానంలో ఉమామహే శ్వరస్వామి ఉత్సవ విగ్రహాలకు ప్రధాన పూజారి మహేష్ ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ ఓబుల్ రెడ్డి ,పాలకమండలి సభ్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకిపై ఆలయం చుట్టూ నందికొల ప్రదర్శనతో ప్రదక్షిణలు చేసి పార్వేట ఉరేగింపునకు శ్రీకారం చుట్టారు. ఈ పార్వేట ఉత్సవం క్షేత్ర పరిధిలోని పాతపాడు, మీరాపురం, సాధకొట్టం, యాగంటిపల్లె గ్రామాల్లో స్వామివారి పల్లకి ఊరేగింపుతో పార్వేట చేసి తిరిగి సోమవారం సాయంత్రానికి తిరిగి యాగంటి దేవస్థానం చేరుకోవడంతో ముగిసింది. బనగానపల్లె పట్టణంలోని కొండపేటవెంకటేశ్వర స్వామి ఆలయం కమిటీ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను పల్లకిపై తీసుకువెళ్లి పార్వేట ఉత్సవాలను నిర్వహించారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : పట్టణంలోని స్థానిక రైల్వే స్టేషన్లో అనాథ

వృద్ధ మహిళ (80) రైల్వే స్టేషన్ ఆవరణంలో ఆదివారం మృతి చెందింది. ఆమెకు ఎవరు లేనం దున పోలీస్ సిబ్బంది మృతురాలి అంత్యక్రియలు నిర్వహించని,ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వన్నూరు భాషా తెలిపారు. ఆయన తమ సంస్థ సభ్యబృందంతో పట్టణంలోని సర్వజన స్మశానవాటికలో మృతురాలికి అంత్యక్రియలు నిర్వహించారు. సంస్థ సభ్యులు, రాఘవేంద్ర, అక్బర్, మభాష, పుల్లంరాజు,యూసుఫ్, మరియు తదితరులు పాల్గొన్నారు. అనాథ మహిళకు అంత్యక్రియలు నిర్వహించిన ఆనలుగురు స్వచ్ఛంద సేవా బృందాన్ని పట్టణ పుర: ప్రముఖ అభినందనలు తెలియజేశారు.

ఘనంగా పీర్ల పండగ

విశాలాంధ్ర - గడివేముల : కుల మతాలకు అతీతంగా మండలంలోని ఆర్లగడ్డ గ్రామంలో ఆదివారం నాడు పీర్ల పండగ వేడుకలు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. మౌలాలి పీర్ల స్వామికి గ్రామ వైసిపి నాయకులు రమణారెడ్డి, సర్వేశ్వర్ రెడ్డి, మల్లారెడ్డి మరియు గ్రామస్తులు స్వామి వారికి ప్రత్యేక ఫాతిహాలు నిర్వహించి మొక్కుబడులు చెల్లించారు. కుల మత తేడా లేకుండా గ్రామంలో ప్రతి ఒక్కరు మొహరం పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు వచ్చిన భక్తులకు గ్రామ పెద్దలు అందరూ కలిసి అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. సోమవారం నాడు పీర్ల స్వామివారికి ఏటికి తీసుకువెళ్లి పాతహాలు నిర్వహించారు. గ్రామ పెద్దలు మరియు పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

త్వరలో చెరువులకు నీరు నింపుతాం

విశాలాంధ్ర - ప్యాపిలి : డోన్ నియోజకవర్గంలో ఉన్న 68 చెరువులకు త్వరలోనే నీరు నింపుతామని ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజనాథరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని మెట్టుపల్లె, ఏనుగుమరి, ఓలుదారుపల్లె, వెంగనాంపల్లి, పెద్ద పూజర్ల గ్రామాల్లోని చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలకు అనేక ప్రభుత్వ పథకాలు ప్రవేశపెట్టామని అంతే కాకుండా రైతులకు మా ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఆయన అన్నారు. డోన్ నియోజకవర్గం అభివృద్ధి కోసం 2,300 వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని ఇందులో భాగంగా మండల పరిధిలోని 16చెరువుల కోసం 300కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని త్వరలోనే చెరువులకు నీళ్ల నింపుతామని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో పాలకులు ఏమాత్రం అభివృద్ధి చేయలేదని ఉన్నత పదవులు ఉన్న నియోజకవర్గానికి అభివృద్ధి శూన్యమని ఆయన విమర్శించారు. చెరువులకు నీళ్ల నింపితే దాదాపు పదివేల ఎకరాలకు సాగునీరు అందించిన ఘనత మా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఆయన అన్నారు. అంతేకాకుండా బోర్లు కూడా సమృద్ధిగా నీరు ఉంటుందని త్వరలోనే రైతు కలలు నెరవేరుస్తామని ఆయన హామీ ఇచ్చారు. అంతేకాకుండా మండలంలో ప్రతి ఇంటికి ఉచితంగా కొళాయి కనెక్షన్లు

మంజూరు చేస్తామని గోరుకల రిజర్వాయర్ నుంచి మినరల్ వాటర్‌ను అందిస్తామని ఆయన అన్నారు. రైతుల కొరకు ప్యాపిలి పట్టణంలో 50 ఎకరాలలో 50కోట్లతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ను ఏర్పాటు చేస్తున్నామని రైతులు పండించిన పంటకు మంచి గిట్టుబాటు ధర వస్తుందని త్వరలోనే మార్కెట్లను ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్ రెడ్డి, ఎంపీపీ గోకుల లక్ష్మి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్‌రెడ్డి, రాజా నారాయణమూర్తి, చంద్రశేఖర్ రెడ్డి, బో రెడ్డి పుల్లారెడ్డి, కమతం భాస్కర్ రెడ్డి, మండల ఆయా శాఖ అధికారులు వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెద్దిరెడ్డి దురహంకారానికి ముస్లిం యువకులు బలి

విశాలాంధ్ర - నంద్యాల : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం

రొంపిచర్ల గ్రామంలో బ్యానర్లు తొలగించారన్న నేపంతో అభంశుభం తెలి యని ముస్లిం యువకులపై హత్యయత్నం కేసులను నమోదు చేసి 12మందిని జైలుపాలు చేయడం దుర్మార్గమని, పీలేరు సబ్ జైలు వద్ద వారి కుటుంబాలను కలిసి పరామర్శించడం జరిగిందని ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి తన అధికార అహం కారంతో 12మంది ముస్లిం యువకులను జైలుపాలు చేశారని మండి పడ్డారు. వైసీపీ అధికారంలో వచ్చిన దగ్గర నుండి ముస్లిం సమాజాన్ని రాజ కీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, ఎన్నో ఇబ్బందులకు గురి చేసిందని జగన్ రెడ్డి ముస్లిం సమాజం యొక్క ఆత్మ గౌరవాన్ని ఆత్మాభిమానాన్ని తునాతునకలు చేస్తున్నారని ఆరోపించారు. జైలులో ఉన్న యువకులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, వారి తరపున న్యాయ పోరాటం చేస్తామని బాధిత కుటుంబాలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇక్బాల్, మిద్దె హుస్సేని, ఇలియాస్, కలాం, సుహైల్, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పట్టించుకోని ప్రభుత్వం

విశాలాంధ్ర - నందికొట్కూరు : ప్రజా సమస్యలు పట్టించుకోవడంలో రాష్ట్ర

వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి జై సూర్య అన్నారు. సోమవారం నందికొట్కూరు మండల పరిధిలోని శాతనకోట గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్ర మం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు టిడిపి ఇన్చార్జి గౌరు వెంకటరెడ్డి దేశాల మేరకు కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. కరెంటు చార్జీలు, నిత్యవసర సరుకుల విపరీతమైన ధరలు, గ్యాస్ ధరలు మస్తకారులకు ఈ ప్రభుత్వంలో ఏ విధమైన లబ్ది అందడం లేదని ప్రజలు తెలియజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అల్లిమద్దిన్, గ్రామ టిడిపి నాయకులు రామకృష్ణ, వెంకటకృష్ణ, గొల్ల కృష్ణ, ఎంపీటీసీ సుబ్బయ్య, నూరుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గిరిజన తండా అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - అవుకు : రాష్ట్రంలో ఉన్న ప్రతి గిరిజన తండాను అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారు అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్య శంకర్ నాయక్ అన్నారు. మండలంలోని పిక్కిళ్లపల్లి తండా, కొండమనాయుని పల్లి తండాలలో సోమవారం ఆయన పర్యటిం చారు. తమ తండాకు విచ్చేసిన శంకర్ నాయక్ కు తండావాసులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన

సభలో ఆయన మాట్లాడుతూ ప్రతి గిరిజనుడు తన పిల్లలను ఉన్నతంగా చదివించాలని మీరు మీ పిల్లలకు ఆస్తులు ఇవ్వవలసిన అవసరం లేదు అని ఉన్నతంగా చదివిస్తే అన్ని సమకూరుతాయని అన్నారు. తండాలలో డ్రైనేజీ వ్యవస్థ లేదని, స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కమిషన్ సభ్యునీ దృష్టికి తండావాసులు తీసుకురావడంతో అక్కడే ఉన్న అధికారులకు సమస్యలు పరిష్కారాల దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. స్మశాన వాటిక సమస్యను త్వరలోనే పరిష్కరించాలని తాసిల్దార్ సూచించారు. 75 సంవత్స రాల స్వతంత్ర భారతావనిలో గిరి జనుల కోసం ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి చేయని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసులు, విద్యాధికారి శ్రీధర్ రావు, ఎస్సై జగదీశ్వర్ రెడ్డి, ఏఎస్ఐ సుబ్రహ్మణ్యం, ఆర్ఐ వెంగల్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమారి, వీఆర్వో ప్రవీణ్ ఆంధ్రప్రదేశ్ గిరిజన అధ్యక్షులు రాజు నాయక్, నంద్యాల జిల్లా అధ్యక్షులు బాలు నాయక్, బనగానపల్లె నియోజకవర్గం అధ్యక్షులు రామచంద్రనాయక్, వెంకటేష్ నాయక్, రాముడు నాయక్, లక్ష్మణ్ నాయక్, గిరిజన మహిళలు పాల్గొన్నారు.

వైభవంగా పారువేట ఉత్సవాలు

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : సంక్రాంతి సంబరాల్లో భాగంగా చివరి రోజు సోమవారం కనుమ పండుగ సందర్భంగా పార్వేట ఉత్సవాలు వైభవంగా జరిగాయి. మండలంలోని 20 గ్రామాల్లో మూడు రోజులపాటు భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలను ప్రజలు వైభవంగా నిర్వహించారు. పలు గ్రామాల్లో సాంస్కృతి కార్యక్రమాలు, ముగ్గుల పోటీలు, పరుగు పందెము నిర్వహించారు. ఉయ్యాలవాడలో నిర్వహించిన పరుగు పందెంలో చాకలి సురేష్ విజయం సాధించగా ప్రోత్సాహక బహుమతి అందజేశారు. మండల వైయస్ఆర్సీపీ కన్వీనర్ బుడ్డా చంద్రమోహన్ రెడ్డి, ఆలయాల మాజీ ధర్మకర్తలు పోచా రాధాకృష్ణారెడ్డి, ఖాతా దస్తగిరి రెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

విశాలాంధ - చాగలమర్రి : మండలంలోని ఆయా గ్రామాల్లో సంక్రాంతి సంబరాల్లో భాగంగా పారువేట ఉత్సవాలు అతి ఘనంగా నిర్వహించారు. మండలంలోని మల్లెవేములలో శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ,సంజీవరాయ స్వామి పారువేట, గొడెగనూరు, పెద్దవంగలి గ్రామాల్లో సితారాముల పారువేట,చిన్నబోధనంలో లక్ష్మి వెంకటేశ్వర స్వామి పారువేట ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా గొడెగనూర్‌లో శ్రీ కోదండ రామిరెడ్డి స్వామి ఉత్సవ విగ్రహాలకు ఆళ్లగడ్డ డిఎస్పి సుధాకర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఆళ్ళగడ్డ డిఎస్పి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో, ఎస్ఐ సత్యనారాయణ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదగాలి

విశాలాంధ్ర - వెలుగోడు : క్రీడాకారులు గ్రామీణ స్థాయి నుంచి జాతీయ

స్థాయికి ఎదగాలని నాయకులు పేర్కొన్నారు. వెలుగోడు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మిం టన్ టోర్నమెంటు పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో ఉమ్మడి జిల్లాల నుంచి 33 జట్లు పాల్గొన్నాయి. మొదటి స్థానం పొందిన ఉండేలా జట్టుకు 8000 రూపాయలు దాత జెడ్పిటిసి తనయుడు డి.షంషీర్ అలి , ఇలియాస్ ఖాన్ అందజేయగా, రెండవ స్థానం పొందిన నంద్యాల పవర్ క్లబ్ జట్టుకు రూ.7000 సర్పంచ్ వేల్పుల జయపాల్,మూడవ స్థానం పొందిన కోయిలకుంట్ల జట్టుకు రూ.6000లు ఎంపిపి లాలం రమేష్, నాలుగో స్థానం పొందిన వెలుగోడు జట్టుకు రూ.5000 ,వైసీపీ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకరరెడ్డి, ఐదవ స్థానం పొందిన జూపాడుబంగ్లా జట్టుకు రూ.4000 మోత్కూరు సుధాకర రెడ్డి. 6,7, 8 స్థానం పొందిన అబ్దుల్లా పురం, సాగటూరు, నెరవాడ జట్లకు లాయర్ ఆషిఫ్ మూడువేలు, జాకీర్ రెండు వేలు, షాదీఖాన అధ్యక్షుడు మహమ్మద్ ఖాన్ వెయ్యి అందజేశారు. ఈ కార్యక్రమంలో వాహిద్ హుస్సేన్, బాబా పక్రుద్దీన్ పాల్గొన్నారు.

క్రీడాభివృద్ధికి తోడ్పడుతాం

విశాలాంధ్ర - పాములపాడు : క్రీడాభివృద్ధికి అన్నివేళలా సహకరిస్తానని

పటిఎస్ఆర్ కన్స్ట్రక్షన్ అధినేత నాగరాజు తెలిపారు, సంక్రాంతి పండుగ సందర్భంగా నందికొట్కూరు పట్టణంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి బాల్ బ్యాట్మెంటన్ పోటీల్లో పాములపాడు జట్టు తృతీయ స్థానం సాధించి 30 వేల బహుమతిని పొందిన సందర్భంగా మండల కేంద్రమైన పాములవాడలోని కటిఎస్ఆర్ కన్స్ట్రక్షన్ కార్యాలయంలో అభినందన సభను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ఆ సంస్థ లేక నాగరాజు, బాల్ బ్యాడ్మింటన్ జాతీయ మాజీ క్రీడాకారుడు హనుమంతు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అన్నివేళలా ముందు ఉంటానని వారు తెలిపారు గత సంవత్సరం జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను టిఎస్ఆర్ కన్స్ట్రక్షన్ ద్వారా క్రీడలు నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహించామని ఆయన అన్నారు, జాతీయ మాజీ క్రీడాకారుడు హనుమంతు మాట్లాడుతూ మండలంలో బ్యాడ్మింటన్, కబడ్డీ, క్రికెట్ తదితర ఆటలలో గ్రామీణ క్రీడాకారులను టిఎస్ఆర్ కన్స్ట్రక్షన్ అధినేత నాగరాజు ప్రోత్సహించడం అభినందనీయమని ఇలాంటి వారు ఉండడం వల్ల క్రీడాకారులు తమ ప్రతిభను జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించగలరని ఆయన తెలిపారు అనంతరం బ్యాట్మెంటన్ క్రీడలో విజేతలైన వారికి అభినందించి ప్రోత్సాహాలు అందించారు, ఈ అభినందన సభలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

18న మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - బనగానపల్లి : 18వ తేదీన టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు 27వ వర్ధంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. బనగానపల్లె పట్టణం లో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉదయం 9 గంటలకు రక్త దాన శిబిరం ప్రారంభమవుతున్నట్లు కావున టీడీపీ కార్య కర్తలు అభిమానులు పాల్గొని బ్లడ్ డొనేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - ఆత్మకూరు : పట్టణంలోని సిపిఐ కార్యాలయం నందు 2023

నూతన సంవత్సరం విశాలాంధ్ర క్యాలెండర్ ను విశాలాంధ్ర టౌన్ విలేకరి నరేష్ రెడ్డి, మండల కార్యదర్శి శ్రీనివాసులు, సహాయ కార్యదర్శ అహ్మద్ హుస్సేన్, పాములపాడు సహాయ కార్యదర్శి ప్రతాప్, చాంద్ భాషా, మా భాష, ఖహీం, అభి, చెంచయ్య, సిపిఐ నాయకులు ఆవిష్కరణ చేయడం జరిగింది. మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి విశాలాంధ్ర పత్రిక ముందుంటుందని తెలిపారు.

బుగ్గ మల్లేశ్వర ఆలయంలో గుప్త నిధుల వేట

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణం లోని అతి పురాతన ప్రముఖ దేవాలయం అయిన బుగ్గ మల్లే శ్వర ఆలయంలో గుర్తు తెలియని దుండ గులు గుప్త నిధులకై యత్నిం చారు. స్థానికులు తెలిపిన

వివరాల మేరకు గ్రామ శివారులోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన బుగ్గ మల్లేశ్వర ఆలయంలోని ప్రధాన శివలింగం ఎదురుగా ఉన్న నంది విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు గుప్తనిధులకై ధ్వంసం చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ధ్వంసమైన విగ్రహాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు.

ఘనంగా విష్ణు భాగ్యరథం శోభాయాత్ర

విశాలాంధ్ర - నంద్యాల : భగవత్ సేవా సమాజ్ వారి ఆధ్వర్యంలో విష్ణు భాగ్యరథం శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. నంద్యాల సంజీవనగర్ రామాలయం నుండి బయలుదేరి చందన బ్రదర్స్ ఆర్చ్, రామకృష్ణ డిగ్రీ కాలేజి ఆర్చ్, నిధి సెంటర్, శ్రీనివాస నగర్ సెంటర్, ప్రతాప్ థియేటర్ సెంటర్, సాయిబాబా ఆలయం, కల్పన సెంటర్‌ల మీదుగా గాంధీచౌక్ వరకు భగవత్ సేవా సమాజ్ పాలక వర్గం ఆధ్వర్యంలో దాదాపు 70 మంది భక్తగ్రేసరుల సహకారంతో 40లక్షల వ్యయంతో తమిళనాడు సెంబనార్ కోయిల్ అనే ఊర్లో ఉన్న మురుగన్ నేతృత్వంలో 6 నెలలు అహోరాత్రులు శ్రమించి శిల్ప శాస్త్రంలో ఉన్న అన్ని ప్రామాణికాలు పాటించి 8మూలలు గల 18అడుగుల విష్ణు భాగ్యరథాన్ని ముస్తాబు చేశారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. డిఎస్పీ మహేశ్వర రెడ్డి, సిఐప్రభాకరరెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, మంగళవారం 17, జనవరి 2023

తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : కర్నూలు నగరంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామని నగర మేయర్ బి.వై. రామయ్య, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, కమిషనర్ ఏ.భార్గవ్ తేజ అన్నారు. హంద్రీనీవా కాలువ నుంచి టిడ్కో సమీపంలోని ప్రెషర్ ఫిల్టర్ మీదుగా 27వ వార్డు అబ్బాస్‌నగర్ సంపుకు, అక్కడ రీ పంపింగ్ చేసి కల్లూరులో వివిధ నీటి ట్యాంకులకు మరింతగా నీళ్ళు సరఫరా చేసే ప్రక్రియను మేయర్, ఎమ్మెల్యే, కమిషనర్ శ్రీకారం చుట్టారు. ఆదివారం అబ్బాస్ నగర్ సంపు వద్ద వారు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం మోటార్ బటన్ నొక్కి నీటి సరఫరాను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ టిడ్కో ఇళ్ళ నుంచి అబ్బాస్ నగర్ సంపు వరకు ఉన్న పైప్ లైనును వాడుకొని, కల్లూరు ప్రజలకు ఊరట కలిగించేలా వినూత్న ఆలోచనలతో అడుగులు వేసినట్లు చెప్పారు. సుంకేసుల నుంచి మునగాలపాడు సంబర్ స్టోరేజ్ ట్యాంక్ వరకు రూ.82 కోట్లతో నిర్మిస్తున్న పైప్ లైన్ పనులు రానున్న మే లోపు పూర్తి చేస్తామన్నారు. తద్వారా నూతనంగా ఏర్పడిన కాలనీల్లో తాగునీటి సమస్యకు మోక్షం లభిస్తుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్లూరు అర్బన్ లో రోజురోజుకూ కాలనీల సంఖ్య పెరుగుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకుని వినూత్న అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. హంద్రీనీవా కాలువ నుంచి టోడ్కో వద్దనున్న ప్రెషర్ ఫిల్టర్ మీదుగా అబ్బాస్ నగర్ సంపుకు నీటిని తెప్పించడం ద్వారా కల్లూరు అర్బన్, ముఖ్యంగా 26, 27 వార్డుల్లో నీటి సరఫరా మరింత మెరుగుపడుతుందని అన్నారు. కమిషనర్ మాట్లాడుతూ కల్లూరు అర్బన్ లో అదనంగా మరో 3 ఎం.ఎల్.డి. నీటిని సరఫరా చేయగలిగే ఈ ప్రక్రియ దాదాపు 30 వేల మంది ప్రజలు వినియేగించుకునే నీళ్ళు అన్నారు. ప్రజలకు తాగునీరు మరింతగా అందించేందుకు ఈ వినూత్న ప్రక్రియకు శ్రీకారం చుట్టారన్నారు. రానున్న వేసవి కాలంలో ఈ నీటి మార్గం ఎంతగానో ఉవయోగపడుతుందని, అలాగే ప్రజలు కూడా నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్టాండింగ్

కమిటీ సభ్యులు సాన శ్రీనివాసులు, కార్పొరేటర్లు గాజుల శ్వేతరెడ్డి, సుదర్శన్ రెడ్డి, లక్ష్మికాంతరెడ్డి, చిన్న నర్సింహులు, జయ రాముడు, లక్ష్మి రెడ్డి, ఇప్పాల నారయణరెడ్డి, ఎస్ఈపివి. శేషసాయి, డిఈఈ రవిప్రకాష్ నాయుడు, ఏ.ఈ. జనార్ధన్, నాయకులుకర్నాటి పుల్లారెడ్డి, సాపూరు వీరయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

విశాలాంధ్ర - ఆదోనిటౌన్ : దేశం, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు

కల్పించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి యు. కారుమంచి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఏఐవైఎఫ్ కార్యాలయంలో ఏఐవైఎఫ్ మండల సమితి సమావేశం పట్టణ అధ్యక్షులు కె.రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి కారుమంచితో పాటు సీపీఐ జిల్లా సమితి సభ్యులు టి.వీరేష్, సీపీఐపట్టణ, మండల కార్యదర్శిలు ఎస్.సుదర్శన్, బసాపురం గోపాల్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన అనంతరం ఆ హామీని గాలికొదిలేశారని మండిపడ్డారు. కేంద్రం విశాఖ ఉక్కును ప్రైవేట్‌పరం చేస్తుంటే రాష్ట్రంలో అధికారంలో ఉన్న జగన్మో హన్‌రెడ్డి కేసులకు భయపడి అడ్డుకోకపోవడం శోచనీయ మన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులను ఆదుకోకపోతే రాబోయే ఎన్నికల్లో ఓటమిని చవి చూడక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు ట్రైలర్ ఈరన్న, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి ఏ.విజయ్, ఆటో యూనియన్ కార్యదర్శి వై.టి.భీమేష్ పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ నూతన మండల కమిటీ ఎన్నిక : ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులుగా నారాయణపురానికి చెందిన వీరాంజనేయులు, కార్యదర్శిగా సీపీఐ మాజీ జిల్లా కార్యవర్గ అజిత్‌కుమార్, ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శిగా కొత్తూరు విష్ణు, దొడ్డనగేరి అశోక్‌కుమార్, కోశాధికారిగా రసూల్‌ను ఎన్నుకున్నారు. మరో 12మందిని సమితి సభ్యులుగా ఏక్రీవంగా ఎన్నుకున్నారు.

అన్నదానానికి విరాళం

విశాలాంధ్ర - వెల్దుర్తి : పట్టణ సమీపన జర్నలిస్టు కాలనీలో అయ్యప్ప

స్వామి దేవాల యంలో ప్రతిరోజు భక్తులకు పేదలకు అన్నదాన కార్య క్రమం చేపట్టారు. ఈ అన్నదాన కార్య క్రమానికి పట్టణం లోని వార్డు సభ్యుడు మెకానిక్ శంకర్ రూ.2500 విరాళంగా తన పుట్టిన రోజు సందర్భంగా అందజేశారు. ప్రతి ఒక్కరూ సేవా భావంతో పెంపొం దించుకొని కమిటీ సభ్యులకు అందించాలని అన్నారు.

విజేతలకు బహుమతులు పంపిణీ

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని నౌలేకల్ గ్రామంలో

సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ సర్పంచ్ పల్లవి, నరేష్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. వేకువ జామున నుంచి మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొని ముగ్గులు వేశారు. సంక్రాంతి పండుగ అందరికీ సిరులు తెస్తుందన్నారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విజేతలకు వైకాపా నేతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ హనుమప్ప, వైకాపా నాయకులు హనుమంతు, శరణప్ప, అంజినయ్య, నాగరాజు, మానప్ప, కాశీం, బసవరాజు, మహిళలు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని బాపులదొడ్డి గ్రామంలో చర్చి నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి తరుపున వైసీపీ రాష్ట్ర యువనాయకులు ప్రదీప్ రెడ్డి గ్రామ పెద్దలకు 50 వేల రూపాయల నగదును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చర్చి నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు తాము ఎల్లప్పుడూ ముందు వుంటామన్నారు. వైసీపీ నాయకులు మహాదేవ, తిక్కయ్య, నర్సిరెడ్డి, వీరేష్, బాగయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారస్తుని బంకు కాల్చివేత

విశాలాంధ్ర - వెల్దుర్తి : మండల పరిధిలోని రామళ్లకోట గ్రామంలో కడుపు తిప్పల కోసం మహబూబ్ బాషా టీ బంకు పెట్టుకొని తన కుటుంబాన్ని పోషిస్తూ బ్రతికేవాడు. సోమవారం తెల్లవారుజామున బీడీ బంకును గుర్తు తెలియని వ్యక్తులు కాల్చివేశారు. ఉన్న 20,000రూపాయల వస్తువులు అన్ని కాలి బూడదైపోయాయని బాధితుడు తెలిపారు. గ్రామస్తులు ఆర్పడానికి వెళ్లిన ఫలితం లేకపోయిందన్నారు. గోడును చూసి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వాహన సేవలను అందించిన సీఐ

విశాలాంధ్ర - అవుకు : అవుకు పట్టణంలో ఉన్న అతి పురాతనమైన ఆలయమైన భూలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి ఆలయానికి వాహన సేవలను సీఐ బత్తిన మధుసూదన గౌడ్ అందించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని అశ్వ వాహనాన్ని ఉచితంగా ఆలయానికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవుకు పట్టణానికి చెందిన నేను కడప జిల్లా పొద్దుటూరు రూరల్ సిఐగా పనిచేస్తున్నానని తన వంతు ధర్మంగా అవుకు పట్టణంలోని అతి పురాతనమైన ఆలయమైన భూలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి ఆలయంలో వాహన సేవ లైన గరుడ వాహనం, గజవాహనం, సింహ వాహనం, శేష వాహనం, హనుమంతు వాహన అశ్వవాహన సేవలతోపాటు స్వామి వారికి మకరను తోరణం, పట్టణంలో రాతి దూలాలను సుమారు 7 లక్షల రూపాయలు విలువ గలిగినటువంటి వాటిని ఉచితంగా అందించడం జరిగిందని తెలిపారు. ఈ ఆలయానికి గతంలో చెక్కతో చేసినటువంటి వాహన సేవలు పూర్తిగా శిథిలం కావడంతో వాటి స్థానంలో నూతనంగా అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దిలేటి గౌడ్, మహేంద్ర గౌడ్, టీచర్ రమేష్, మేడం సతీష్ చెన్నకేశవ స్వామి భజన బృంద సభ్యులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

Gootipalli RamaMohan (Old Name) H.No 7/76A Maddikera Village, Maddikera Mandal, Kurnool Dist, Ap. Have Changed My Name is DUDDUKURU RAMAMOHAN S/o D.GURAPPA (New Name)

ప్రజా సమపస్యల పై ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిని గెలిపిద్దాం

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజు గెలిపించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశయి పిలుపు నిచ్చారు. సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార నియోజవర్గ సమావేశాన్ని

స్థానిక ఎన్జీవోఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ఎస్టీయూ రాష్ట్ర నాయకులు బసవరాజు అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్నరాజు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుదు ఎల్లప్ప, ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి జి.రంగన్న యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి, మాట్లాడుతూ మార్చిలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రజల పక్షాన నిలబడి పోరాడే తత్వమున్న కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజు గెలిపించి శాసనమండలి పంపించాలని వారు తెలిపారు. ఇలాంటి అభ్యర్థులను శాసనమండలి పంపిస్తే శాసన మండలిలో ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారని, కాబట్టి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, మేధావులు, ఆలోచించి వీరిని గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాలు, విద్యార్థి యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

దాడులు చేయడం తగదు

విశాలాంధ్ర - పత్తికొండ : అధికార పార్టీ నాయకులు బిజెపి వెల్దుర్తి మండల అధ్యక్షులు కోటి యాదవ్ పై దాడి చేయడాన్ని బిజెపి పత్తికొండ నియోజకవర్గ ఇన్చార్జి ఈడిగ రంగా గౌడ్ తీవ్రంగా ఖండించారు. సోమవారం హొసూర్ రోడ్డులోని శారద వృద్ధాశ్రమంలో ఏర్పాటు చేసిన

విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెల్దుర్తి మండలం శ్రీరంగాపురం లో అధికార పార్టీ నాయకులు చేస్తున్న అవినీతిపై, బిజెపి మండల అధ్యక్షులు కోటి యాదవ్ మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేశారన్న కారణంగా అధికార పార్టీ నాయకులు కుటుంబ సభ్యుల ఎదుటే కట్టెలతో దాడి చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. దాడి చేసిన అధికార పార్టీ రౌడీలపై తక్షణమే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పత్తికొండ మండల అధ్యక్షులు శంకరయ్య ఆచారి, రాష్ట్ర నాయకులు దండి మల్లికార్జున, పూనా మల్లికార్జున, నాయకులు గోరంట్ల, నాగేష్, భాస్కర్, రామాంజనే యులు, చంద్రన్న, పులికొండ, హుస్సేన్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - మద్దికెర : మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో

సంక్రాంతి పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం ఇళ్ల ముందు కళ్ళాపుజల్లి, రంగు రంగుల ముగ్గులు వేసి, గొబ్బెమ్మలు పెట్టి పూజలు చేశారు. కొత్త ధాన్యం ఇంటికి రావడంతో జంగమ దేవరులు అనాదిగా కొనసాగుతున్న సంప్రదాయాన్ని పాటిస్తూ బిక్షాటన చేసి ఆశీర్వాదాలు అందించారు. సోమవారం చిన్నారులు గాలిపటాలను ఎగురవేస్తూ ఆనందంగా పండుగను జరుపుకున్నారు.

ప్రభుత్వ ఇళ్ళ నిర్మాణానికి రూ. 5 లక్షలు ఇవ్వాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రకటించిన నవరత్నాలలో భాగంగా రాష్ట్రంలో అందరికీ ఇల్లు పేరుతో జగనన్న కాలనీగా ఏర్పడి నిర్మిస్తున్న ఇంటికి 1,80,000 బదులు 5,00,000లక్షలు పెంచి, జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య తెలిపారు. అనంతరం సిపిఐ పోరుబాట జగనన్న ఇంటికాడ 5లక్షలు పెంచాలని సంబంధించిన గోడపత్రికను స్థానిక సిపిఐ కార్యాలయం ముందు విడుదల చేయడం జరిగిందని, ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ప్రకటించిన నవరత్నాలలో భాగంగా అందరికీ ఇల్లు అన్న నినాదంతో 2019 జూలై 1న రాష్ట్రంలో 9024 జగనన్న కాలనీలు నాలుగేళ్లలో 27లక్షల ఇళ్లు నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ మొదటి విడత 2019 ఆగస్టు 26 నాటికి 15,03,810 పూర్తి చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందారని రాష్ట్రంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో ఇల్లు మంజూరు చేసినప్పటికీ కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పన నిర్మాణానికి అవసరమైన సామాగ్రి ధరలు పెరుగుదల ప్రభావంతో లబ్ధిదారులు ఇంటి నిర్మాణానికి ముందుకు రావడం లేదని సందర్భంగా వారు తెలిపారు. రాష్ట్రంలో జగనన్న కాలనీలలో ప్రభుత్వం చేపట్టిన సర్వేలో పట్టాలు పొందిన లబ్ధిదారులు మేమే సొంతంగా కట్టుకుంటామని సామాగ్రి ప్రభుత్వం ఇవ్వాలని అనే వారి కంటే ప్రభుత్వమే కట్టించి ఇవ్వాలని లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారని ఈ సందర్భంగా వారు తెలిపారు. లబ్ధిదారులు తక్షణమే ఇంటి నిర్మాణం చేపట్టకపోతే ఇంటి స్థలాలను రద్దు చేస్తామంటూ

వాలంటీర్లు బెదిరింపులు పాల్పడుతున్నారని, ఇల్లు రద్దు చేస్తారని భయంతో కొందరు మూడు నుండి పది రూపాయలు వడ్డీలకు అప్పులు తెచ్చి అవి తీర్చలేక అప్పుల పాలవుతున్నారని, నిరుపేదలకు సొంతింటి కల కలగానే మిగిలిపోయింది అని సందర్భంగా వారు తెలిపారు. ఇందులో భాగంగానే ఈనెల 17 నుంచి 30 తేదీ వరకు సంతకాల కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, 30 తేదీన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం, ఫిబ్రవరి 6వ తేదీన జిల్లా కలెక్టరేట్ ముందు మహాధర్నా, ఫిబ్రవరి 22నచలో విజయవాడ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఈ కార్యక్రమంలో జగనన్న కాలనీలో నిర్మిస్తున్న ఇంటి లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న, ఎమ్మిగనూరు మండల కార్యదర్శి చిన్నన్న, గోనెగండ్ల మండల కార్యదర్శి నాగప్ప, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సత్తన్న, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సమీవుల్లా, బాలరాజు, ఏఐటీయుసి నాయకులు బజారి, వీరేష్, మల్లికార్జున గౌడ్, కేశవ్, ఇతరులు పాల్గొన్నారు

రైతుపై ఎలుగుబంటి దాడి

విశాలాంధ్ర - పాములపాడు : పంట పొలానికి నీరు మళ్లేస్తుండగా రైతు పై ఎలుగుబంటి దాడి చేసిన సంఘటన మండల పరిధిలోని ఎర్రగుడూరు గ్రామ సమీపంలో చోటుచేసుకుంది, బాదితుని వివరాల మేరకు గ్రామానికి చెందిన జంగాల సాంబ శివుడు గ్రామ సమీపంలోని తన మొక్కజొన్న పైరుకు నీరు పెట్టేందుకు భార్యతో కలిసి వెళ్లాడు నీరు పెడుతుండగా చుట్టూ మొక్కజొన్న పొలాలు ఉండడంతో మొక్కజొన్న పొలం నుండి అమాంతంగా సాంబశివుడిపై ఎలుగుబంటి దాడి చేసి సింది భార్య కేకలు వేయడంతో సాంబశివుడిని తీవ్ర గాయపరిచిన ఎలుగుబంటి మొక్కజొన్న పైరులోకి పారిపోయింది విషయం తెలుసుకున్న గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకొని గాయ పడిన సాంబశివుడిని చికిత్స నిమిత్తం ఆత్మకూరు వైద్యశాలకు తరలించారు, కాగా గత రెండు నెలల క్రితం ఎలుగుబంటి మేకలు కాసేందుకు వెళ్లిన మేకల కాపరిని గాయపరిచింది, మరొక మారు ఎర్రగూడూరు గ్రామ సమీపంలోని కేజీ రోడ్డు దాటుతుండగా కొందరు వ్యక్తులు చూశారు ఈ విషయాలు అటవీ శాఖ అధికారులకు తెలిపిన స్పందించలేదని తూతూ మంత్రంగా వచ్చి పరిసరాలను పరిశీలించి వెళ్లడం తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు, గ్రామం సమీపంలోనే నల్లమల్ల అటవీ ప్రాంతం ఉండగా ఎలుగుబం ట్లు, అడవి పందులు దాడి ఎక్కువగా ఉందని రైతులు పొలా లకు వెళ్లేందుకు భయభ్రాంతులకు గురవుతున్న అడవిశాఖ అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు సాంబశివుడు గాయపరచిన వెలుగుబంటి అక్కడి మొక్కజొన్న పొలాల్లోనే నివాసం ఉంటుందని రైతులు పొలాలకు వెళ్లేందుకు తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నామనీ ఇప్పటికైనా అటవీ అధికారులు చర్యలు తీసుకొని ఎలుగుబంటి, అడవిపందుల బారి నుండి కాపాడాలని కోరుతున్నారు.

రైతన్న డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర - కర్నూలు : ఏపీ రైతు సంఘం డైరీని కేడీసీసీ బ్యాంకు సీఈఓ రామాంజనేయులు

సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈ సంవత్సరం ఖరీఫ్, రబి సీజన్లో రైతులకు 650 కోట్ల రూపాయలు రుణాలు మంజూరు చేశామని అన్నారు. రాష్ట్రంలో కర్నూలు జిల్లా సహకార బ్యాంకు మొదటి స్థానంలో ఉన్నదని, అన్ని జిల్లాల కన్నా కర్నూలు బ్యాంకు రైతులకు రుణాలు ఇవ్వడంలో, వసూలు చేయ దంలో అగ్రభాగాన ముందున్నదన్నారు. ఒక్క ఆలూరు ప్రాంతం మినహా మిగతా ప్రాంతంలో తీసుకున్న అప్పులు సక్రమంగా చెల్లిస్తున్నారని అన్నారు. రానున్న రెండు సంవత్సరాల్లో సొసైటీని కంప్యూటరీకరణ చేస్తామన్నారు. రైతులు సొసైటీలలో డబ్బులు చెల్లిస్తే నేరుగా వారి ఖాతాలకు జవాబుతాయని, దీనివల్ల పారదర్శకత పెరుగుతుందని అన్నారు. రానున్న రోజులలో విస్తారంగా రుణాలు ఇస్తామన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.జగన్నాథం మాట్లాడుతూ సహకార బ్యాంకు రైతులకు పంట తోటలకు, వ్యవసాయ పరికరాలకు రుణ వసతి పెంచాలని, రైతు లేనిదే రాజ్యం లేదని, సులభంగా రుణ వసతి కల్పించాలన్నారు. కష్టించే రైతులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి పి.కృష్ణారెడ్డి మరియు సిపిఐ నగర కార్యదర్శులు మహేష్, డంబోలం. శ్రీనివాసులు మరియు బాబయ్య, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు నిర్వహణ

విశాలాంధ్ర - పత్తికొండ : మండలంలోని దూదేకొండ గ్రామంలో

సంక్రాంతి పండుగ సందర్భంగా ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.రామ చంద్రయ్య హాజరై పోటీలలో గెలుపొందిన మహిళలకు బహు మతులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత సంస్కృతి, కళా సంప్రదాయాలను ఎప్పటికీ మరవకూడదని, సంక్రాంతి పండుగ సందర్భంగా ఏపీ రైతు సంఘం నాయకులు గ్రామాలలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించడం అభినందనీయ మన్నారు. ఏపీ రైతు సంఘం తాలూకా కార్యదర్శి పెద్ద ఈరన్న, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, గ్రామ నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలను ప్రారంభించాలి

విశాలాంధ్ర - హొళగుంద : ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ప్రారంభించాలని ప్రజలు డిమాండ్ చేశారు విద్యార్థులు ఇంటర్మీడియట్ వరకే చదువు కుంటున్నారని ఉన్నత చదువులకు వెళ్లాలంటే ఇబ్బందికరంగా ఉన్నదని అన్నారు. రెండు ప్రైవేటు డిగ్రీ కాలేజీలు ఉన్నాయని ఇందులోనే విద్యార్థులు విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారని పక్కా భవనాలు లేక సరైన గదులు లేక పోయిన డిగ్రీ కళాశాలలు నడుస్తున్నాయని ప్రజలు వాపోయారు. సరైన వసతులు అధ్యాపకులు లేక అరకొర వసతులు ఉన్నప్పటికీ విద్యార్థులు డిగ్రీ చదువు చదువుకుంటున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. అయితే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు అయితే విద్యార్థులకు ఎంతో అనుకూలంగా ఉంటుందని అన్నారు. నాణ్యమైన విద్య కోసం విద్యార్థులు దూరప్పనంతవరకు వెళ్లి చదువుకుంటున్నారని అందుకోసం జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకుని హొళగుందలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రారంభించాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేశారు.

జింకను తప్పించబోయి వ్యక్తి మృతి

విశాలాంధ్ర - మద్దికెర : మండల కేంద్రమైన మద్దికెర గ్రామానికి చెందిన జోలాపురం నారాయణస్వామి(55)జింకను తప్పించబోయి తీవ్ర గాయాలై చికిత్స పొందుతూ సోమవారం మరణించాడు. ఆదివారం మద్దికెర గ్రామం నుండి మండల పరిధిలోని బొమ్మనపల్లి గ్రామానికి బేల్దారి పనులపై లాలు సాహెబ్‌ను వెంటబెట్టుకొని ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా గ్రామ సమీపాన జింకపిల్ల ఎదురు రావడంతో తప్పించబోయి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం అనంతపురం తరలించగా చికిత్స పొందుతూ మరణించాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి నలుగురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

జాతరకు తరలిరండి

విశాలాంధ్ర - హొళగుంద : సిద్దేశ్వర స్వామి జాతరకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని సిద్దేశ్వర స్వామి వంశపారంపర ఆలయ ధర్మకర్త రాజా పంపను గౌడ్ సోమవారం విజ్ఞప్తి చేశారు. ఆలయ ప్రాంగణంలో సిద్దేశ్వర స్వామి జాతర మహోత్సవ వాల్ పోస్టర్లను కరపత్రాలను ఆలయ ధర్మకర్త రాజా పంపనగౌడ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26న స్వామివారికి కంకణదార కార్యక్రమంతో జాతర మహోత్సవాలు ప్రారంభమవుతాయని 29వ గజోత్సవం, 30వ నంది ఉత్సవం, 31నస్వామి వారిజాతర మహోత్సవ కార్యక్ర మాలు జరుగుతాయని అన్నారు. ఫిబ్రవరి ఒకటో తేదీన స్వామివారి లంకా దహనం కార్యక్రమంఅంగరంగ వైభవంగా జరుగుతుందని పేర్కొన్నారు .సిద్దేశ్వర స్వామి ఉత్సవం మూర్తులు ఫిబ్రవరి రెండో తేదీన ఆలయ ధర్మకర్త ఇంటికి చేరుకుంటాయని స్పష్టం చేశారు. జాతర మహోత్సవానికి ప్రజలు భక్తులు అధికారులు ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఆలయ ధర్మకర్త సోదరుడు శివశంకర గౌడ్, వీరశైవ లింగాయత్ యువ నాయకుడు సిద్ధార్థ గౌడ్, భక్తులు అమరేశప్ప, కొట్రేష్ సిద్దప్ప, వైకాపా నాయకుడు కుమారస్వామి, జర్నలిస్టులు నాగప్ప, రవి, నాగరాజ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఫోటో 33 : బహుమతులను ప్రధానం చేస్తున్న సిపిఐ నాయకులు

బహుమతులు అందజేత

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : మండల కేంద్రమైన కొత్తపల్లిలో శనివారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల

పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో మొదటిగా భారతి రెండో బహుమతిగా నాగజ్యోతి మూడో మూడవ బహుమతులు లితాలు గెలుపొందారు. వీరికి మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు ప్రశాంత కుమారి స్వాతిలు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వెంకట శివుడు, తాలూకా కార్యదర్శి కే శ్రీనివాసులు, మహిళా సంఘం నాయకురాలు మాణిక్యం, రాణమ్మ, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.